జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 169 శనివారం 15 నవంబర్– 2025 పేజీలు : 4 వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## ఎన్డీయే విజయోత్సాహం..

## పార్టీ ప్రధానకార్యాలయానికి మోదీ



న్యూఢిల్లీ:సందేశం టైమ్స్: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 200 సీట్లకు చేరువలో అఖండ విజయం నమోదు చేసుకోనుండటం, ఆ రాష్ట్రంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడం ఖాయం కావడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటుతున్నాయి. విజయోత్సవ వేళ ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సాయంత్రం 6 గంటలకు విచ్చేయనున్నారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకూ ఈసీఐ వెబ్‌సైట్ గణాంకాలను బట్టి 197 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. బీజేపీ 89 సీట్లలో గెలుపు ఖాయం చేసుకుంది. జేడీయూ 89, చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (రామ్‌విలాస్) 21 సీట్లలోనూ గెలుపు ఖరారు చేసుకున్నాయి.

మిగతాది 2లో

## బిహార్ లో ఎన్డీయే కూటమి భారీ విజయంపై

## ఏపీ సీఎం చంద్రబాబు స్పందన

### బీహార్‌లో ఎన్డీయే చారిత్రక విజయంపై చంద్రబాబు హర్షం

- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, బీజేపీ, జేడీయూ విజేతలకు అభినందనలు
- ప్రగతిశీల పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకమే ఈ గెలుపునకు కారణమని వెల్లడి
- ప్రధాని మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు ప్రజలు పట్టం కట్టారంటూ ట్వీట్
- నితీశ్ కుమార్‌ను తన ప్రియమిత్రుడిగా అభివర్ణించిన సీఎం

సందేశం టైమ్స్: బీహార్‌లో ఎన్డీయే కూటమి భారీ, చారిత్రక విజయం ముంగిట నిలవడంపై



2 లో

## పర్యావరణ యోధురాలు తిమ్మక్క మృతి

- ప్రముఖ పర్యావరణవేత్త సాలుమరద తిమ్మక్క కన్నుమూత 114 ఏళ్ల వయసులో బెంగళూరులో తుదిశ్వాసగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వృక్షమాత మొక్కలనే పిల్లలుగా భావించి పర్యావరణానికి సేవ 2019లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవించిన కేంద్రం
- బీబీసీ ప్రభావశీల మహిళల జాబితాలోనూ చోటు



మిగతాది 2లో

## ఏపీలో పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్

2 లో



## బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన

- ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి నిదర్శనమన్న పవన్
- మోదీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఇది సంకేతమన్న సత్యకుమార్

## బీహార్ లో మళ్లీ ఎన్డీయే...

## ఇది 'న–ని' పనితీరుకు నిదర్శనమన్న నారా లోకేశ్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం దిశగా ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్ ఇది 'నరేంద్ర మోదీ–నితీశ్ కుమార్ర' మ్యాజిక్ అంటూ ప్రశంస బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం దిశగా దూసుకుపోతుండడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలిపారు.



2 లో

## ఇదే సరైన సమయం.. రండి పెట్టుబడులు పెట్టండి: ఉపరాష్ట్రపతి

## ఏపీ అభివృద్ధికి



# పారిశ్రామిక దిగ్గజాల భరోసా

## సీఎం చంద్రబాబు విజన్ అద్భుతం...

### విశాఖలో ఘనంగా ప్రారంభమైన 30వ భాగస్వామ్య సదస్సు

### ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతపై పారిశ్రామిక దిగ్గజాల ప్రశంసలు

2 లో

- ఏపీ అభివృద్ధిలో భాగస్వాములవుతామని ప్రకటించిన ప్రముఖ సంస్థలు
- రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు వెల్లడించిన అదానీ, జీఎంఆర్, బజాజ్
- యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెడతామన్న పారిశ్రామికవేత్తలు
- డేటా సెంటర్లు, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు బలమైన ఆసక్తి

సందేశం టైమ్స్:ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో తాము కూడా భాగస్వాములమవుతామని, రాష్ట్ర యువతకు నైపుణ్యాలు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని దేశంలోని ప్రముఖ పారిశ్రామి కవేత్తలు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ అద్భుతమని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సులో పలు దిగ్గజ సంస్థల అధినేతలు పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలపై ప్రశంసల వర్షం కురిపించారు.ఏపీ వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్: కరణ్ అదానీ ఈ సదస్సులో అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ మాట్లాడుతూ, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో ఆంధ్రప్రదేశ్ ఆధునిక రాష్ట్రంగా రూపాంతరం చెందుతోందని అన్నారు.

## పెట్టుబడులకు ఏపీనే స్వర్గధామం..

- విశాఖలో ఘనంగా ప్రారంభమైన సీఐఐ భాగస్వామ్య సదస్సు
- పెట్టుబడులకు ఏపీని ఎంచుకోవడానికి మూడు కారణాలున్నాయన్న లోకేశ్
- చంద్రబాబు నాయకత్వమే మొదటి బలం అని వెల్లడి
- మీకంటే వేగంగా పనిచేస్తామని పెట్టుబడిదారులకు హామీ
- ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందని వ్యాఖ్య
- రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా



సందేశం టైమ్స్: పెట్టుబడులకు ఏపీ ఎందుకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానమో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వివరించారు. రాష్ట్రంలో అనుభవజ్ఞమైన నాయకత్వం, వేగవంతమైన పాలన,

మిగతాది 2లో

## పదవులు, అధికారం శాశ్వతం కాదు: స్పీకర్ అయ్యన్న



సందేశం టైమ్స్: మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చురకలు అంటించారు. ఆక్రమించిన స్థలాల్లో లేఅవుట్స్ వేస్తుంటే ఏం చేస్తున్నారని మంత్రి అనగానిని స్పీకర్ ప్రశ్నించారు. స్టేజ్‌ల మీద ఉపన్యాసాలు ఇస్తే కుదరదని, నియంత్రణ ఉండాలన్నారు. పదవులు, అధికారం శాశ్వతం కాదన్నారు. కూటమి హయాంలో ఏం చేశామో అదే ముఖ్యమన్నారు. ఒకే ప్రభుత్వం కలకాలం ఉంటుందని అనుకోవద్దని, ఎన్టీఆర్, ఇందిరాగాంధీనే ఓడించిన ప్రజలు మన వాళ్లని పేర్కొన్నారు.

## ఏపీలో డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు శంకుస్థాపన



(సందేశం టైమ్స్: ఏపీలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్‌వర్మ, మంత్రులు టీజీ భరత్, జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. డ్రోన్ సిటీని కర్నూలు జిల్లా ఓర్వకల్లు ప్రాంతంలో శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో స్పేస్ సిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## పరకామణి కేసులో కీలక వ్యక్తి మృతి.. హత్య కోణంలో విచారణ

2 లో

## ఏపిలో ఏరోస్పేస్, ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ కేంద్రాలు : కె.రామ్మోహన్ నాయుడు



మొదటి పేజీ తరువాయి

## ఎన్డీయే విజయోత్సాహం..
## పార్టీ ప్రధానకార్యాలయానికి మోదీ

రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా ఆర్ఎల్ఎం, కేంద్ర మంత్రి జితిన్ రామ్ మాంఝీ హెచ్ఏఎం (సెక్యులర్) చెరో 4 సీట్లలో ఆధిక్యత కొనసాగిస్తున్నాయి. ఎన్డీయే హవాలో విపక్ష మహాగఠ్‌బంధన్ కొట్టుకుపోయినట్టు ఫలితాలు వెలువడుతున్నాయి. రాష్ట్రీయ జనతా దళ్ 30 సీట్లలో గెలుపు అవకాశాలను పదిలం చేసుకోగా, కాంగ్రెస్, వీఐపీ పార్టీలు ఖాతా తెరవడమే కష్టంగా ఉన్నట్టు ట్రెండ్స్ వెలువడుతున్నాయి. సీపీఐ ఎంఎల్ నాలుగు స్థానాల్లోనూ, సీపీఎం ఒక సీటులోనూ ఆధిక్యం కొనసాగిస్తున్నాయి.

## బీహార్ ఎన్నికల ఫలితాలపై
## పవన్ కల్యాణ్ స్పందన

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంపై ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలుపుతూ, ఇది ప్రధాని మోదీ నాయకత్వానికి లభించిన మద్దతుగా అభివర్ణించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ... బీహార్ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై మరోసారి తమ విశ్వాసాన్ని చాటారని అన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రజలు పట్టం కట్టారని, ఈ అపూర్వ తీర్పు దేశం ఎలాంటి పాలన కోరుకుంటోందో స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## బీహార్ లో మళ్లీ ఎన్డీయే...
## ఇది 'న-ని' పనితీరుకు నిదర్శనమన్న నారా లోకేశ్

ఈ విజయంపై నారా లోకేశ్ స్పందిస్తూ, "బీహార్‌లో ఎన్డీయే కూటమి సాధించిన ఘన విజయానికి ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ జీకి అభినందనలు. ఇది 'న- ని' (నరేంద్ర మోదీ-నితీశ్ కుమార్) మ్యాజిక్ పనితీరు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం, నితీశ్ కుమార్ విశ్వసనీయ పాలనపై ప్రజలు ఉంచిన బలమైన నమ్మకానికి ఈ తీర్పు నిదర్శనం" అని పేర్కొన్నారు.ఈ ఘన విజయాన్ని అందుకున్నందుకు బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి, ప్రగతి పట్ల వారి ఆకాంక్షలకు ఈ తీర్పు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు.

## పెట్టుబడులకు
# ఏపీనే స్వర్గధామం..

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ఉన్నాయని, పెట్టుబడిదారులు ఎలాంటి సందేహాలు లేకుండా ముందుకు రావచ్చని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వృద్ధికి భారతదేశం ఇంజన్‌గా నిలుస్తున్న తరుణంలో సీఐఐ సదస్సుకు ఏపీ ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉందని అన్నారు. "పెట్టుబడుల కోసం ఏపీని ఎందుకు ఎంచుకోవాలని చాలామంది నన్ను అడుగుతారు. అందుకు ప్రధానంగా మూడు కారణాలున్నాయి. మొదటిది.. అనుభవం, దార్శనికత కలిగిన సీఎం చంద్రబాబు నాయకత్వం. ఒక రాజకీయ నాయకుడికి వారసత్వాన్ని నిర్మించే అవకాశం జీవితంలో ఒక్కసారే వస్తుంది. కానీ, రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు అమరావతి, విశాఖపట్నం రూపంలో రెండో వారసత్వాన్ని నిర్మించే అవకాశం ఇచ్చారు" అని లోకేశ్ పేర్కొన్నారు.

## పరకామణి కేసులో కీలక వ్యక్తి మృతి..
## హత్య కోణంలో విచారణ

తిరుపతి జిల్లాలో పరకామణి కేసులో కీలక వ్యక్తి, టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ మృతదేహం తాడిపత్రి సమీపంలోని కోమలి గ్రామం వద్ద రైల్వేట్రాక్‌పై లభ్యమైంది. పరకామణి కేసులో ఫిర్యాదుదారు అయిన సతీష్ కుమార్, ఈ నెల 6న సీఐడీ విచారణకు హాజరయ్యారు. మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉన్న నేపథ్యంలో, కేసు కీలక దశలో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే ట్రాక్ పక్కన రక్తపు గాయాలతో కనిపించడంతో పోలీసులు హత్య కోణంలో విచారిస్తున్నారు.

## పర్యావరణ యోధురాలు తిమ్మక్క మృతి

ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత, 'వృక్షమాత'గా పేరుగాంచిన సాలుమరద తిమ్మక్క (114) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రకృతిని ప్రేమించి, వేలాది మొక్కలను నాటి వాటినే తన పిల్లలుగా భావించి పెంచిన ఆమె మరణంతో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు ఏర్పడింది.కర్ణాటకలోని తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలో 1911 జూన్ 30న తిమ్మక్క జన్మించారు.

## ఏపీలో పెట్టుబడులకు
## రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్



విశాఖపట్నం, సందేశం టైమ్స్: సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా భేటీలు అవుతున్నారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఏపీపై నమ్మకం ఉంచి... భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీ అభివృద్ధికి పారిశ్రామిక దిగ్గజాల భరోసా

దేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఏపీ నిలిచిందని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శిగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి వంటి కీలక రంగాల్లో అదానీ సంస్థ ఇప్పటికే పనిచేస్తోందని, భవిష్యత్తులోనూ ఏపీ వృద్ధిలో తమ సంస్థ కీలక భాగస్వామి అవుతుందని ఆయన ప్రకటించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించడంలో మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషిని కరణ్ అదానీ ప్రత్యేకంగా అభినందించారు.

చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఎయిర్‌పోర్టులు: గ్రంధి మల్లికార్జున రావు జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లికార్జున రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో భాగస్వామి కావడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఒక సమగ్ర ఏరోస్పేస్ ఎకో సిస్టమ్‌ను సిద్ధం చేస్తున్నామని, భోగాపురం ఎయిర్‌పోర్టులోనే విమానాల మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

సీబీఎన్ జీనోమ్ వ్యాలీ నుంచే కొవిడ్ టీకా: సుచిత్రా ఎల్లా

భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ, ప్రపంచ వాణిజ్య సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకు సాగుతోందన్నారు. కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన ఘనత భారత్‌కు దక్కిందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన జీనోమ్ వ్యాలీ నుంచే భారత్ బయోటెక్ కొవిడ్ టీకాను అభివృద్ధి చేసి అందించిందని, ఆయన దూరదృష్టికి ఇదే నిదర్శనమని వివరించారు.

## బీహార్ లో ఎన్డీయే కూటమి భారీ విజయంపై
## ఏపీ సీఎం చంద్రబాబు స్పందన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో పాటు బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్) తరఫున గెలుపొందిన, ఆధిక్యంలో ఉన్న అభ్యర్థులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు, ఎన్డీయే ప్రగతిశీల పాలనకు ప్రజలు మరోసారి మద్దతు పలికారని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. "బీహార్‌లో ఎన్డీయే సాధించిన ఈ అద్భుతమైన విజయం, కూటమి అందిస్తున్న ప్రగతిశీల పాలనపై ప్రజలకు ఉన్న నిరంతర విశ్వాసానికి నిదర్శనం. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు ఇది ప్రతిబింబం" అని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా దర్బార్ లో ప్రజల వద్ద నుండి
## వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే



బాపట్ల, నవంబర్ 14,సందేశం టైమ్స్::- బాపట్ల పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఆవరణలో ఉన్న నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో శుక్రవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి వినతులు, పిర్యాదులు స్వీకరించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితిగతిన పరిష్కారించాలనిఆదేశించారు.

## ఇదే సరైన సమయం..
## రండి పెట్టుబడులు పెట్టండి: ఉపరాష్ట్రపతి




విశాఖపట్నం, సందేశం టైమ్స్:30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోందన్నారు. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుందన్నారు. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని తెలిపారు. అభివృద్ధికి – సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్ అని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు.

## ఏపిలో ఏరోస్పేస్, ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ
## కేంద్రాలు : కె.రామ్మోహన్ నాయుడు

విశాఖ : ఏరోస్పేస్, ఎయిర్ క్రాఫ్ట్ తయారీ కేంద్రాలను ఏపికి తీసుకువస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో పలువురు పాల్గని ప్రసంగించారు. కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా ఏపీలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోర్టులు, ఎయిర్ పోర్టులు నిర్మాణం అవుతున్నాయని అన్నారు. ప్రస్తుతం 7 ఆపరేషన్ ఎయిర్ పోర్టులు ఉంటే కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులు నిర్మాణం చేస్తామని అన్నారు.

దేశానికి గ్రోత్ ఇంజన్‌గా ఏపీ, ఏపీకి గ్రోత్ కారిడార్‌గా విశాఖ తయారవుతున్నాయని ఏపి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం, విశాఖ అభివఅద్ధిని సిఎం వేగంగా చేపడుతున్నారని అన్నారు. 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ అభివఅద్ధి చెందడానికి కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్ సహకరిస్తున్నారని అన్నారు. ఏపీకి వచ్చే పెట్టుబడులకు అనుమతులు, భూములు కేటాయించి త్వరితగతిన ఉత్పత్తి దశకు చేరుకునేలా చేయూత ఇస్తున్నామని అన్నారు. ఇది ఏపీ పారిశ్రామిక దశాబ్దమని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఏపీలో సీబీఎన్ బ్రాండ్‌తో ప్రగతి పరుగులు పెడుతోందని అన్నారు. వన్ మిషన్, వన్ విజన్ అనే విధానంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు నమ్మకమైన భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ ఉందని అన్నారు. పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుతో పాటు%% అతిపెద్ద మార్కెట్‌కు పారిశ్రామికవేత్తలను, కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేస్తోందని అన్నారు. 550 పారిశ్రామిక పార్కులు ఏపీలో పెట్టుబడుల కోసం సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

## చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు
## శ్రీ సొంగా రోషన్ కుమార్ గారికీ,కూటమి నాయకులకు
## ఆహ్వానం తెలిపిన స్కూల్ యాజమాన్యం



సందేశం టైమ్స్:) ఏలూరు జిల్లా,లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో 69 వ రాష్ట్రస్థాయి అండర్ 19, (%ఖ%/19) నెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను, ధర్మాజీగూడెం క్రిశాలిస్ ఇంటర్ నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో ఈనెల 15,16,17 తేదీల్లో ఏర్పాటు చేసినట్లు, స్కూల్ డైరెక్టర్లు తాడేపల్లి క్రాంతి, బట్టు విజయ్ మరియు అండర్ 19 %ం+ౌ% గేమ్స్ అండ్ స్పోర్ట్స్ జిల్లా కార్యదర్శి కె జయరాజు తెలిపారు. గేమ్స్ లో పాల్గొనే బాలికలకు క్రిశాలిస్ స్కూల్ లో, బాలురకు సాయి డిగ్రీ కళాశాలలో వసతి కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 270మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ క్రీడల్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు , డిసెంబర్ నెలలో కర్ణాటకలో జరగనున్న ఆల్ ఇండియా నేషనల్ స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## వట్పల్లి మండలంలో

# కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

### ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు





సందేశం టైమ్స్: సంగారెడ్డిజిల్లా ప్రతినిధి 14నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ లో సంబరాలు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా వట్ పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, %చీూఖ×% ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్రి విఠల్, అశోక్ గౌడ్, సంగారెడ్డి, బసంత్ రావు, విఠల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, సత్యం, ఇస్మాయిల్, పొచ్చయ్య, రవి, రాందాస్, దశరథ్, %చీూఖ×% మండల అధ్యక్షుడు రుక్మోదిన్ కూడా హాజరయ్యారు.

# గోర్రెకల్ గ్రామపంచాయతీ: పారిశుద్ధ్య కార్మికుల జీతల కోతపై డివిజినల్ అధికారి హెచ్చరిక



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ లో ఈ రోజు డివిజినల్ పంచాయతీ అధికారి అనిత గొర్రెకల్ గ్రామపంచాయతీ కార్యాలయానికి విచ్చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంలో, పంచాయతీ కార్యదర్శి పై పారిశుద్ధ్య కార్మికుల జీతాలు నెలకు ?9,500 ఇవ్వాల్సిన స్థితిలో కేవలం ?8,600 చెల్లించడం జరిగిందని ఆరోపణలు వెలువడ్డాయి.అధికారి అనిత ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే, సంవత్సరాలుగా కోత విధించిన జీతాలను వెంటనే కార్మికులకు చెల్లించమని ఆదేశించారు.వారానికి జీతాలు చెల్లించని పరిస్థితిలో, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య గారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖజానసీరుద్దీన్ మరియు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బాల దినోత్సవం.

## ఎస్ ఓ నాగరాణి.



సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గ ఇంచార్జి 14నవంబర్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఓ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు ఎదగాలని ఇటు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం మంచి పేరు తేవాలని ఎస్ఓ నాగరాణి అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో , డ్యాన్సులతో సందడి చేశారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, విజయ, శ్రీవాణి, ప్రియాంక, మరియు జెల్ల అశ్వినీ, బాలమణి, మంజుల, నీరుప, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలలదినోశ్చవం



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 14: నేడు నర్సాపూర్ మండల్ రెడ్డిపల్లి గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు, దేశ తొలిప్రదాని పండిత్ శ్రీ. జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించిడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ బిస్కెట్స్ పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.మన దేశ భవిష్యత్తు, మన ఆశలు, మన కలలు మీలోనే ఉన్నాయి.ఈ బాలల దినోత్సవం సందర్భంగా, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.మీ కలలు ఎంత పెద్దవైనా, వాటిని సాధించడానికి మీ అడుగులు ధైర్యంగా వేయండి.ప్రతి చిన్నారి చదువు, భద్రత, స్వేచ్ఛ మనందరి బాధ్యత.ప్రతి బాలుడు ఒక మహోన్నత వ్యక్తిత్వానికి ఆరంభం ఈ నమ్మకంతో%ొా%మీ భవిష్యత్తు వెలుగులు నిండినదిగా ఉండాలి.

# ఘనంగా బాలల దినోత్సవం

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలలో అంబేద్కర్ సంఘం యువజన నాయకుడు తాలూకా లక్ష్మణ్.

### విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసిన అంబేద్కర్ సంఘం యువజన నాయకులు తాలూకా లక్ష్మణ్.



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి 14నవంబర్:నేటి బాలలే రేపటి పౌరులునీ అంబేద్కర్ సంఘం నాయకుడు తాలుక లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన అందోల్ పట్టణ పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంబేద్కర్ సంఘం యువజన నాయకుడు తాలూకా లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాలుక లక్ష్మణ్ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతు విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం యువజన నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో అన్నీ సౌకర్యాలు ఉన్నాయని, చెప్పారు . అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి అటు వైపు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తాలుక లక్ష్మణ్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం యువజన నాయకుడు తాలుక లక్ష్మణ్ , ప్రధానోపాధ్యాయులు దేవిదాస్ , కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేవునూర్ గ్రామపంచాయతీ రికార్డు పరిశీలన

## పారిశుద్ధ్య నిర్వహణకు కొత్త ఆదేశాలు





దేవునూర్సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14నవంబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ లో

ఈరోజు దేవునూరు గ్రామపంచాయతీ కార్యాలయంను డివిజన్ పంచాయతీ అధికారి అనిత ఆకస్మికంగా సందర్శించి, పంచాయతీ రికార్డులను సమీక్షించారు.పరిశీలన సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఉన్న సమస్యలను పరిశీలిస్తూ, మురికి కాలువలను డంపింగ్ యార్డ్కు తేవాలని, తడి-పొడి చెత్తను వేరు చేసి సేకరించమని, అలాగే ఎరువుగా ఉపయోగించదగిన సామగ్రి తయారు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ మరియు మండల పంచాయతీ అధికారి ఖజానాసీరుద్దీన్ పాల్గొన్నారు.

## జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణులు

# విజయోత్సవ సంబరాలు.





### రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు స్వాగతించారు.

### మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14నవంబర్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల మెజార్టీతో గెలుపొందడం పట్ల శుక్రవారం జోగుపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పైన కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీరు పని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాని, మాజీ కౌన్సిలర్ దుర్గేష్, మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, సత్యం, పిట్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుమ్ యాదయ్య, డాకూరి శ్రీనివాస్, చింతకుంట శివ, గుర్రపు కృష్ణ, కోషికే రాజశేఖర్, బేగారి అనిల్, ఆకుల నందు, కుమ్మరి భాస్కర్, మైనార్టీ నాయకులు గోహెర్ అలీ గోహేర్ అలీ, అబ్బాస్ అలీ, జిషాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ MLA విజయంపై

# ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు అభినందనలు




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14నవంబర్: జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా, పార్టీ తరఫున కాంగ్రెస్ జెండా జూబ్లీ గడ్డపై ఎగురవేసినందుకు %మీూా% నవీన్ యాదవ్ ని ఆత్మకమిటీ చైర్మన్ కచూర్ రావు అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

“జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల పార్టీ మొత్తానికి అపారమైన సంతోషం నెలకొంది. గౌరవ మంత్రి గారు రేయింబవళ్ళు చేసిన కృషి అమోఘం. అభ్యర్థి ధైర్యం, బలం, నిర్భయం ౹ ఇవే విజయానికి ప్రధాన కారణాలు. ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడుబీ ఆశయంతో ఉన్నవాడికి అధికారమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడు. ఆ ఆశయస్ఫూర్తికి నిలువుదల్లుగా నిలిచిన నవీన్ యాదవ్ గారి గెలుపుకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు.” ఆత్మ కమిటీ చైర్మన్కచుర్ రావు పేర్కొన్నారు.

# వివాదంలో50 కోట్ల అసైన్డ్ భూమి

కంది, నవంబరు14 సందేశం టైమ్స్: రూ.50 కోట్ల అసైన్డ్ భూమి వివాదంలో చిక్కుకుంది. దీన్ని అక్రమంగా సొంతం చేసుకునేందుకు ఓ ప్రైవేటు సంస్థ పథకం వేసింది. అందులో ఏకంగా ఓ మామిడితోటను పెంచింది. అఫిడవిట్లు సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అధికారులు సంగారెడ్డి జిల్లా కోర్టులో నేడు కౌంటర్ పిటిషన్ దాఖలు చేయనున్నారు. వివరాలు.. సంగారెడ్డి జిల్లా కంది మండలం కాశీపూర్ సర్వే నంబర్ 114లో దాదాపు 50 ఎకరాల సర్కారు భూమి ఉంది. ఇందులో నిరుపేదలు సాగు చేసుకోవడానికి రెవెన్యూ అధికారులు గతంలో అసైన్డ్‌భూమి కింద హక్కులు కల్పించారు. కొన్నేళ్ల క్రితం ఇదే సర్వేనంబరు పక్కన ఓ ప్రైవేట్ సంస్థ ఐదెకరాలను కొనుగోలు చేసింది. దీనికి ఆనుకుని ఉన్న 10.37 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసింది. దీన్ని సాగు చేసుకుంటున్న రైతులకు అరకొర డబ్బు ఆశ చూపి తమ పేరిట కాగితం రాయించుకుంది. దీనికి కోసం కొన్ని అఫిడవిట్లు సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. ఆ స్థలంలో మామిడి మొక్కలు నాటి, రేకులషెడ్లు నిర్మించి, చుట్టూ కంచె వేసి గేట్లు అమర్చింది. నాలుగేళ్ల క్రితం కొందరు స్థానికుల ఫిర్యాదులతో రెవెన్యూ అధికారులు ఆ భూమిని తమ అధీనంలోకి తీసుకున్నారు. 2009 నుంచి 2016 వరకు



ఆ మామిడితోటలో కాసిన పండ్లను అధికారులే వేలం ద్వారా విక్రయించేవారు. ఆ తర్వాత ఇది నిలిచిపోయింది. ఎవరూ పట్టించుకోక పోవడంతో ప్రైవేట్ సంస్థ యాజమాన్యం మరోసారి పాత పత్రాలతో ఆ భూమిని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో కంది తహసీల్దార్ రవికుమార్ మండలంలోని అన్ని ప్రభుత్వ భూముల రికార్డులను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు గురువారం 10.37 ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. ఆ భూమిపై తమకు అనుకూలంగా కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని వారిని సంస్థ యాజమాన్యం అడ్డుకుంది. ఇది కచ్చితంగా ప్రభుత్వ భూమేనని తహసీల్దార్ తెలిపారు. దానిని కబ్జా కోరల్లోంచి విడిపించేందుకు శుక్రవారం సంగారెడ్డి జిల్లా కోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.

# వణికిస్తున్న చలి.. శివారులో పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ సిటీ:నవంబరు14 సందేశం టైమ్స్ : గ్రేటర్‌లో చలితీవ్రత పెరుగుతోంది. సాయంత్రం 5 గంటల నుంచే శీతల గాలులు వీస్తుండడంతో వాహనదారులు, చిరువ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ఉష్ణోగ్రతలు క్రమేపీ పడిపోతుండడంతో ఇళ్లలోని ప్రజలూ వణికిపోతున్నారు. చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రేటర్‌లో వారం రోజులుగా చలి ప్రభావం గణనీయంగా పెరిగిపోతోంది.ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నగరవ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటున్నప్పటికీ, సాయంత్రం 5 తర్వాత పూర్తిగా మారిపోయి చల్లని వాతావరణం ఏర్పడుతోంది. నగర పరిధిలో కన్నా శివారు ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా కనిపిస్తోంది. దీంతో ఆయా చోట్ల రాత్రి 8 గంటలకే రోడ్లపై రాకపోకలు తగ్గుతున్నాయి. ఇదిలా ఉండగా, నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 30.2 డిగ్రీలుండగా.. కనిష్ట 14.4 డిగ్రీలుగా నమోదైంది. సాధారణ ఉషోగ్రతల కంటే రెండు, మూడు రోజులుగా 3.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్న పరిస్థితి నెలకొంది.

# జూబ్లీహిల్స్ ఫలితాల వేళ అభ్యర్థి మృతి




తెలంగాణ :నవంబరు14సందేశం టైమ్స్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల వేళ స్థానికంగా విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉప ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి మహమ్మద్ అన్వర్ గుండెపోటుతో మృతి చెందారు. దీంతో విషాదఛాయలు అములుకున్నాయి. అభ్యర్థి మహమ్మద్ అన్వర్ మృతిపై పలువురు రాజకీయ నాయకులు తమ సంతాపం తెలియజేశారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల ధర్నా



హనుమకొండ, నవంబరు14 సందేశం టైమ్స్: హనుమకొండలోని స్మైల్ డిజీ పాఠశాల కరస్పాంటెండెంట్‌పై పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకుల దాడిని నిరసిస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ట్రస్మా పిలుపు మేరకు సుమారు 3వేల మందితో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెల కొన్నాయి. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు మాట్లాడుతూ కరస్పాంటెండెంట్‌పై దాడి చేసిన విద్యార్థి సంఘం నాయకులు మర్రి మహేష్, గుర్రం అజయ్‌లపై చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, డీఆర్వో వైవీ గణేష్‌కు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.%కాగా, ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తుగా పోలీసులు కలెక్టరేట్ రెండు గేట్లు మూసివేశారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్, కోశాధికారి రాఘవేందర్‌రెడ్డి, వరంగల్, భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి, సాంబయ్య, ఏకాంతగౌడ్, కొమురయ్య, హనుమకొండ జిల్లా జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, ట్రెజరర్ ముక్తేశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి, రాంబాబు, రమేశ్, శ్రీనివాస్, వీ సత్యనారాయణరెడ్డి, వేణుమాధవరావు, ట్రెస్మా చీఫ్ అడ్వైజర్ నారాయణరెడ్డి, కే భూపాల్‌రావు, పరంజ్యోతి, టీ బుచ్చిబాబు, ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఇద్దరికి జైలుశిక్ష

గద్వాల అర్బన్,నవంబరు14 సందేశం టైమ్స్: రెండు వేర్వేరు పోక్సో కేసుల్లో నిందితులకు ఒకరికి 35 ఏండ్లు, మరొకరికి 25 ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ పాస్ట్రాక్ స్పెషల్ కోర్టు జడ్జి రవికుమార్ తీర్పును వెల్లడించారు. పోలీసుల కథనం మేరకు జిల్లాలోని ఎర్రవల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను గార్లపాడు గ్రామానికి చెందిన చాకలి హరిచంద్ర బాలికకు మాయమాటలు చెప్పి ఏడాదిపాటు తన ఇంట్లో ఉంచుకొని వేధింపులకు గురిచేశాడు. తన కూతురుకి మాయమాటలు చెప్పి వేధింపులకు గురిచేశాడని జూలై 22, 2017 ఏడాదిలో కోదండాపురం పోలీస్‌స్టేషన్‌లో తండ్రి ఫిర్యాదు చేయగా పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి అప్పటి డీఎస్పీ యాదగిరి విచారణ చేపట్టి చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.గురువారం ఇరువర్గాల వాదన అనంతరం నిందితుడికి 35 ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.50 వేల జరిమానా మైనర్ బాలికకు రూ.5లక్షల నష్టపరిహారం అందజేయాలని తీర్పును వెల్లడించారు. అలాగే వడ్డేపల్లి మండలకేంద్రానికి చెందిన ఓ మైనర్ బాలికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా హిందుపురానికి చెం దిన వడ్డె వెంకటరమణ మాయమాటలు చెప్పి పెండ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని మోసం చేశాడు. మైనర్ తల్లి అక్టోబర్, 10, 2024 శాంతినగర్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయగా పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి అప్పటి డీఎస్పీ సత్యనారాయణ విచారణ చేపట్టి చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.

(Sandesham Times) TG TEL/25/A0348“Title: Sandesham Times“Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206“Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,“3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206“ Phone: 9052045435.“Printed at: Sunday Printing Press,“3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006